ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 22.11.2024 సమయం.1 8.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మా ర్చేందుకు ప్రతి ఒక్కరూ "దేశమే ముందు" అనే భావనను అలవరుచుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు.

2. అనర్హులైన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ధర్మాసనం శాసనసభాపతిని ఆదేశించింది.

3. అమెరికా కోర్టులో లంచం కేసు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌తో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చే సుకోవాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

4. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ , విదేశాల ప్రజలతో తన ఆలోచనలను పంచుకు సే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈ ఆదివారం ఆకాశవాణిలో ప్రసారం కానుంది.

**PREZ-HYD:**

భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు ప్రతి ఒక్కరూ "దేశమే ముందు " అనే భావనను అలవరుచుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటయిన లోక్ మంథన్ నాల్గవ సంచికను రాష్ట్రపతి ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతీయ సమాజాన్ని బలహీన పరిచేందుకు ఎన్నో శతాబ్దాల పాటు ప్రయత్నాలు జరిగాయని గుర్తు చేశారు. మన దేశ ప్రాచీన సంస్కృతి, మేధో పరమైన వారసత్వం, భాష, కళలు, విజ్ఞానాలను యావత్ ప్రపంచం కొనియాడుతుందన్నారు. జాతీయ

సమైఖ్యతా భావం దేశాన్ని ఐక్యంగా ఉంచిందని అన్నారు. మన పూర్వీకులు అందించిన భారతీయ వారసత్వాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , కేంద్ర మంత్రి G కిషన్ రెడ్డి , రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క , RSS సర్ సంఘచాలక్ Dr మోహన్ భాగవత్ , లోకమంథన్ జాతీయ కార్యదర్శి నంద కుమార్ , లోక మంథన్ రాష్ట్ర అధ్యక్షులు హనుమాన్ చౌధరీ , తదితరులు హాజరయ్యారు.

**MSL**

**PREZ:**

కాగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన రెండు రోజుల రాష్ట్ర పర్యటన ముగించుకుని ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, పంచాయత్ రాజ్ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క, కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికారు.

**PN**

**HC:**

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపులకు సంబంధించి హైకోర్టు డివిజన్ బెంచ్ ఈరోజు గతంలో సింగిల్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేసింది . ఫిరాయింపుల నిరోధక చట్టం , రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హులైన ఎమ్మెల్యేల మిగిలిన పదవీకాలానికి అనుగుణంగా తగిన నిర్ణయం తీసుకోవాలని శాసనసభా పతిని ఆదేశించింది. నాలుగు వారాల లోగా పార్టీ మారిన ఎమ్మెల్యేల ను అనర్హులుగా ప్రకటించాలని గతంలో ఏకసభ్య ధర్మాసనం శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది. కాగా, ఈ ఉత్తర్వులను అసెంబ్లీ కార్యదర్శి సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీల్ దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం తన తీర్పులో , స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని , నిర్ణీత కాలపరిమితి తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే

కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి , కేపీ వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు.

**DESK**

**KTR:**

అమెరికా కోర్టులో లంచం కేసు ఆరోపణలను ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌తో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చే సుకోవాలని, ఆదానీ గ్రూప్ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్ల విరాళాన్ని తిరిగి వెనక్కి పంపాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈరోజు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ , రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగా రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదానీ గ్రూప్ కు రెడ్ కార్పెట్ పరచలేదని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అదానీ గ్రూప్ తో 5 వేల కోట్ల రూపాయల వ్యయంతో రెండు విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఒప్పందంతో సహా మొత్తం 12,400 కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలను కుదుర్చుకుందని ఆ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

PTC, HYD

**DAMODAR:**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న ఫార్మసీలలో సింథటిక్ మందులను నిల్వ ఉంచవద్దని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ఈరోజు ఫార్మాసిస్టుల కు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని ఫార్మసీలలో సింథటిక్ మందులు దొరికితే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారుల ను ఆదేశించారు. సెంట్రల్ మెడికల్ స్టోర్స్ లో మందుల సరఫరా కోసం ఫార్మసీ సిబ్బంది , మౌలిక సదుపాయాలు , రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన అధికారులను కోరారు.

**PN**

**PRADHAN JOBS:**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా ఈరోజు న్యూఢిల్లీలో మీ ఇంటి వద్దే ఉద్యోగాలు అనే పేరుతో ఒక నివేదికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన్ మాట్లాడుతూ ... ఆరు రాష్ట్రాలపై సమగ్ర నివేదిక అందించిన ప్రపంచ బ్యాంకు బృందాన్ని అభినందించారు. ప్రపంచ బ్యాంకు బృందం పాన్ ఇండియా కార్యాచరణను అనుసరించాలని సూచించారు.

**NSD**

**ఆడిట్ వారోత్సవాలు-గవర్నర్**

ప్రజా పద్దులు , ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నిబద్ధత , పారదర్శకతతో అకౌంటెంట్స్ జనరల్ కార్యాలయం పనిచేస్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశంసించారు. కాగ్ కార్యాలయం ఆడిట్ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఆర్థిక నాణ్యత , జవాబుదారీతనం సాధించడంలో అకౌంటింగ్ అధికారులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని , ప్రజలకు చెందిన ప్రతి రూపాయినీ జవాబుదారీతనంతో నిర్వహించడం అభినందనీయమని గవర్నర్ అన్నారు. అకౌంటింగ్ కార్యకలాపాల్లో మరింత పారదర్శకతతో పని చేసేందుకు డిజిటల్ టెక్నాలజీ ఏఐ దోహదపడుతుందని పేర్కొన్నారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆయా రంగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు గవర్నర్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీసీ డైరెక్టర్ జనరల్ శైలజ, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ మాధవి, పీడీసీఏ ప్రిన్సిపల్ డైరెక్టర్ ఎన్. నావల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

MSM

**నేషనల్ యూత్ ఫెస్టివల్**

దేశ సంక్షేమంలో యువత భాగస్వామ్యం కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ యూత్ ఫెస్టివల్ స్థానంలో 'వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ' పేరిట కొత్త వేదికను ప్రారంభించనున్నది.

జాతీయాభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించాలన్న ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా దీనిని రూపొందించారు. హైదరాబాద్ లో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్ వైకేఎస్), భారత క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏఐ) ప్రతినిధులు సంయుక్తంగా విలేకరుల సమావేశం లో ఈ విషయం తెలిపారు. వచ్చే సంవత్సరం జనవరి 11, 12 తేదీల్లో జాతీయ యువజనోత్సవం (నేషనల్ యూత్ ఫెస్టివల్) సందర్భంగా వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ను నిర్వహించనున్నట్లు ఎన్ వైకేఎస్ రాష్ట్ర డైరెక్టర్ ఎ.ఆర్. విజయారావు తెలిపారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 3 వేల మంది యువనేతలు పాల్గొంటారు

PIB

## PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ , విదేశాల ప్రజలతో తన ఆలోచనలను పంచుకు నే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈ ఆదివారం ఆకాశవాణిలో ప్రసారం కానుంది . ప్రతి నెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో ఇది 116వ ఎపిసోడ్. ఈ కార్యక్రమం ఆకాశవాణి , దూరదర్శన్, AIR న్యూస్ వెబ్‌సైట్ , Newsonair మొబైల్ యాప్ తదితర మొత్తం నెట్‌వర్క్ లో ప్రసారం అవుతుంది. ప్రధానమంత్రి మన్ కీ బాత్ హిందీ భాషలో ప్రసారమైన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

**HYDRA:**

ఆధునికంగా, వేగంగా పట్టణీకరణ చెందుతున్న రాష్ట్రంలో వరదలు , విపత్తు నిర్వహణ సమ్యలను పరిష్కరించడానికి హైడ్రాని ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన , ఆస్తుల రక్షణ సంస్థ - హైడ్రా కమిషనర్ చెప్పారు. ఈరోజు హైదరాబాద్‌లో భారత వాతావరణ శాఖ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్కులు , రోడ్లు, వాటర్ బాడీలు , బహిరంగ ప్రదేశాలు వంటి ప్రజా ఆస్తులను

రక్షించే టాస్క్ తో హైడ్రా ఏర్పడిందని అన్నారు. సరస్సులు, నాలాలు కనుమరుగయ్యాయని, ఇందువల్ల రెండు సెంటీమీటర్ల వర్షపాతం వల్ల హైదరాబాద్‌లో రాకపోకలు స్తంభించిపోతాయని అన్నారు. ఇప్పుడు 33-34% పట్టణీకరణ చెందిన మన దేశంలో ఇది 50%కి పెరిగే అవకాశం ఉన్నందున విపత్తుల నిర్వాహణలో విప్లవాత్మక మార్పు వచ్చిందన్నారు.

PN

**నర్సింగ్ కళాశాల**

జనగాం జిల్లా కు 23 కోట్ల రూపాయల వయ్యం కాగల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల మంజూరయింది. జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో ఎస్సీ బాలికల వసతి గృహ సముదాయంలోని పై అంతుస్తును నర్సింగ్ కాలేజ్ కి కేటాయించారు. దానికి సంబందించి జరుగుతున్న మరమ్మతుల పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషషేక్ ఈరోజు పరిశీలించారు.

పిటిసి, జనగాం

**యాదాద్రి భువనగిరి:**

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కొండ దిగువన మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , సీతక్కలు శంకుస్థాపన చేశారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ మిషన్ భగీరథ విభాగ సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, అధికారులు ఉన్నారు.

పిటిసి, భువనగిరి

**PREZ:** President Droupadi Murmu departed for New Delhi this afternoon after concluding her two day visit to State. A grand farewell was accorded to the President at Begumpet Airport by Governor Jishnu Dev Varma, Panchayat Raj Minister Dr Danasari Anasuya Seethakka, Union Minister and State BJP President G Kishan Reddy and other dignitaries. During her visit, President Murmu participated in Koti Deepotsavam yesterday night, a celebration of light and spirituality. She inaugurated Lokmanthan-Bhagyanagar 2024 at Shilpakala Vedika, an event celebrating India's rich cultural heritage and unity this morning. PN 8

**PREZ-HYD**: President Droupadi Murmu today emphasised the need to adopt Nation First approach by all citizens to become India a developed nation. Addressing the 4th edition of Lok Manthan, in Hyderabad, the President emphasised that all citizens must understand the country's cultural and intellectual heritage and strengthen country's invaluable traditions. The President said the feeling of national unity has kept the country united despite many challenges it faced. President Murmu recalled that efforts have been made for centuries to divide and weaken the Indian society and added artificial distinctions could not break the natural unity. The President said the entire world appreciated India's religious beliefs, art, music, technology, medical systems, language, and literature. President Murmu said it is everyone's responsibility to strengthen the glorious tradition of our ancestors. Governor Jishnu Dev Varma, Union Ministers Kishan Reddy and Bandi Sanjay, RSS Sar Sangh Chalak Mohan Bhagawat were among others attended the programme. MSL 14

**PRADHAN-JOBS:** Union Education Minister Dharmendra Pradhan along with Labour and Employment Minister Mansukh Mandaviya today launched a report titled Jobs at Your Doorstep in New Delhi. Speaking on the occasion, Pradhan complimented the World Bank team for the detailed report on six States. He also suggested that the World Bank team adopt a pan-India framework. The Minister said that such in-depth diagnostics on skilling and jobs will enable stakeholders to create new architectures and make progressive policies for empowering the population. He highlighted the need to broaden the definition of jobs and employment. NSD 9



**HC:** The Telangana High Court Division Bench today quashed the earlier order issued by a single bench and directed the Speaker of the Assembly to take an appropriate decision in accordance with the Prevention of Defection Act, the 10th Schedule of the Constitution, and the remaining tenure of the Assembly.

Previously, the single bench had ordered Assembly Speaker Gaddam Prasad Kumar to set a four week timeframe for deciding on the disqualification of MLAs who switched parties. This order was challenged by the Assembly Secretary, who filed a writ appeal with the Division Bench. In its verdict, the Chief Justice-led bench clarified that while the Speaker should take final decision and there is no fixed time frame mandated. The petitions were filed by BRS MLAs Padi Kaushik Reddy and K P Vivekanand, seeking the disqualification of Kadiyam Srihari, Tellam Venkat Rao, and Danam Nagender, who were elected as BRS MLAs but subsequently joined the Congress. BJP Legislature Party Leader Yelleti Maheshwar Reddy filed a petition seeking disqualification of D Nagender. DESK13

**GOVERNOR:** State Governor Jishnu Dev Varma emphasised the importance of audits in ensuring efficient resource allocation and fostering economic development. In his address at closing ceremony of Audit Week 2024 held in Hyderabad today, the Governor referred to Kautilya's Arthashastra highlighting its timeless insights into governance.He noted Kautilya's recommendation to establish separate offices for Treasurer and the Comptroller-Auditor to enhance accountability and minimize conflicts of interest. Earlier, in her welcome address, Principal Accountant General Chanda Pandit highlighted crucial roles played by six field offices of Comptroller and Auditor General (C&AG) in Hyderabad. PN9

**DAMODAR:** State health minister Damodar Raja Narasimha today warned pharmacists against storing synthetic drugs in pharmacies attached to Government hospitals in the State. Officials from State health department have been asked to take action if synthetic drugs are found at pharmacies in government hospitals. He asked officials to ensure availability of pharmacy staff, infrastructure and transport vehicles for the supply of medicines in Central Medical Stores. The minister reviewed issues identified by the task force established to monitor performance of health facilities across State. PN 8



**CBSE**: The Central Board of Secondary Education (CBSE) invited online applications from eligible students for Merit Scholarship Scheme for Single Girl Child. It has invited applications for the Scheme for Single Girl Child, who passed Class 10 in 2024 and is studying in Class 11 at CBSE-affiliated schools. Additionally, online applications are also invited for renewal of the CBSE Single Girl Child Scholarship for Class 10 of 2023 batch. The last date for submission of online applications is 23rd of next month. NSD 7

**KTR:** The Opposition Bharat Rashtra Samithi (BRS) has demanded that the Congress Government in Telangana cancel all agreements and deals made with the Adani Group and return ₹100 crore donation given by the group for the Young India Skill University, following the latter's indictment in a bribery case in a US court. Addressing a press conference in Hyderabad today, Party working president K.Taraka Rama Rao said that unlike the BJP-led Government at the Centre and the Congress Government in the State, the previous BRS Government in the State had never laid a red carpet to the Adani Group. It may be recalled the Revanth Reddy led Government had announced investment deals to the tune of 12,400 crore rupees including 5,000 crore rupees for two pumped storage power generation projects. PTC/HYD 11

**HYDRAA:** The Hyderabad Disaster Response and Asset Protection Agency (HYDRAA) commissioner said the Civic enforcement Agency has been created to tackle urban flooding and disaster management in the modern and rapidly urbanizing State. He was speaking at an event held in Hyderabad today to commemorate 150 years of Indian Meteorological Department. He said HYDRAA is a first of its kind agency with a task to protect public assets like parks, roads, water bodies and open spaces. He lamented that lakes and nalas have vanished and a two cm rainfall sends traffic for a toss in Hyderabad. There is a paradigm shift in disasters as 33-34% of India is urbanised now and is likely to go up to 50%, he said. HYDRAA commissioner listed challenges faced in managing disasters. The Indian Meteorological Department was created in 1875 after a devastating cyclone killed tens of thousands in colonial Bengal. PN 12



**MANN KI BAAT:** Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani this Sunday. It will be the 116th episode of the monthly radio programme. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website, and Newsonair mobile app. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast. NSD 6

**HEADLINES**

1. President Droupadi Murmu stress on need to adopt Nation First approach by all citizens to become India a developed nation.

2. The Telangana High Court Division Bench directs Speaker of the Assembly to take an appropriate decision in accordance with the Prevention of Defection Act on MLAs who switched parties.

3. The Opposition Bharat Rashtra Samithi demands Congress Government in State to cancel all agreements and deals made with the Adani Group in the backdrop of indictment of Adani group in a US court.

4. Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani this Sunday.

**ORDER**

PREZ HYD – PREZ – HC – KTR – DAMODAR -

**BREAK**

GOVERNOR – HYDRAA – MANN KI BAAT – PRADHAN JOBS – CBSE – OTHER ITEMS IF ANY…